11th YEAR ANNIVERSARY
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 73 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : నరసరావుపేట | బుధవారం 19 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 73 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : NARASARAO PETA | WED 19 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు
- కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు.సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు. ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల

వివరాలు 2లో..



## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య
- గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని

వివరాలు 2లో..



## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్

పెన్ పవర్ డెస్క్:భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

### 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

- రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు
- ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ
- వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం
- తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ



వివరాలు 2లో..

## విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశాం

- విజయవాడ, కాకినాడలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్
- ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్లు సమాచారం
- ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్



వివరాలు 2లో..

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు



పెన్ పవర్ డెస్క్:మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ

వివరాలు 2లో..

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన



- పుట్టపర్తి, కోయంబత్తూరులో ప్రధాని మోదీ పర్యటన
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల కార్యక్రమం
- కోయంబత్తూరులో పీఎం-కిసాన్ 21వ విడత నిధుల విడుదల
- 9 కోట్ల మంది రైతులకు రూ. 18,000 కోట్లకు పైగా ప్రయోజనం

వివరాలు 2లో..

## ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్
- ప్రజల నమ్మకాన్ని గెలవడంలో విఫలమయ్యామని అంగీకారం
- ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న మౌన ఉపవాసం చేయనున్నట్లు ప్రకటన

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు."బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే

వివరాలు 2లో..



## ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

### మనీలాండరింగ్ జరిగినట్టు అనుమానం

- ఐ-బొమ్మ కేసు దర్యాప్తులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- మనీలాండరింగ్ కోణంలో విచారణకు ఈడీ సిద్ధం
- బెట్టింగ్ యాప్స్, క్రిప్టో వాలెట్ల ద్వారా నిధుల సమీకరణ
- నిందితుడి ఖాతాలోని రూ.3.5 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐ-బొమ్మ' కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీగా ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్న ఈడీ, లోతైన దర్యాప్తు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను తమకు అందించాలని కోరుతూ ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు

వివరాలు 2లో..

## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా



- ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపు
- పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

వివరాలు 2లో..

## పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ

- నేడు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు
- పుట్టపర్తి చేరుకున్న సచిన్, మంత్రి నారా లోకేశ్ తదితరులు
- సచిన్ తో పలు అంశాలపై చర్చించిన లోకేశ్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# విడదలకు షాకివ్వనున్న జగన్.. ఈసారి ఎక్కడికో తెలుసా?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. మాజీ మంత్రి విడదల రజనీని మరో నియోజకవర్గానికి పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి విజయం సాధించిన విడదల రజని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా జగన్ కేబినెట్ లో పనిచేశారు. అయితే అక్కడ వైసీపీ నేతలకు, నాటి ఎంపీ, ఎమ్మెల్సీకి పడకపోవడంతో 2024 ఎన్నికల్లో విడదల రజనీని గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి ఇన్ ఛార్జిగా నియమించింది. అక్కడి నుంచే పోటీ చేయించింది. అయితే ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఓటమి పాలయింది. గుంటూరు వెస్ట్ నుంచి విడదల రజనీ కూడా ఓటమిపాలయ్యారు. అయితే ఆమె తనను తిరిగి చిలకలూరి పేట నియోజకవర్గం ఇన్ ఛార్జి గా నియమించారు.

**పార్టీ పరిస్థితి బాగుపడకపోగా...**

అయితే విడదల రజని వెళ్లిన తర్వాత పార్టీ పరిస్థితి ఏ మాత్రం బాగుపడలేదని పార్టీ నాయకత్వానికి సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చిలకలూరిపేటలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని వైసీపీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. విడదల రజనీని గుంటూరు జిల్లాలోని రేపల్లెకు విడదల రజనీని పంపే అవకాశాలున్నాయని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. చిలకలూరిపేట, గుంటూరు వెస్ట్ నియోజకవర్గం కంటే విడదల రజనీకి రేపల్లె సరైన నియోజకవర్గమని జగన్ కూడా భావిస్తున్నారు. దీంతో చిలకలూరిపేటలో కార్యక్రమాలు తగ్గించుకోవాలని రేపల్లెకు వెళ్లేందుకు సిద్ధం కావాలని అధిష్టానం స్పష్టమైన సమాచారం ఇచ్చినట్ల తెలిసింది. ఈనేపథ్యంలో మరోసారి విడదల రజనీ వర్గం తీవ్ర నిరాశలోకి వెళ్లింది.

**త్వరలోనే అధికారిక ప్రకటన...**

మాజీ మంత్రి విడదల రజనీ త్వరలో వైసీపీ ఇంచార్జ్ గా రేపల్లెకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయని ఆమెకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. దీంతో విడదల రజనీ ఆశ్చర్యంతో పాటు అసంతృప్తికి గురయ్యారని చెబుతున్నారు.చిలకలూరిపేటలో ఆమె ఎప్పటికీ గెలిచే పరిస్థితి లేదని ఆమె ఎప్పటికీ అక్కడ బలమైన అభ్యర్థి కాలేరన్న అభిప్రాయం బలంగా ఉండటంతో ప్రత్యామ్నాయం చూడాలని జగన్ సిద్దపడినట్లు చెబుతున్నారు.రేపల్లెలో ప్రస్తుతం ఈపూరు గణేష్ ఇంచార్జ్ గా ఉన్నారు, కానీ ఆయన ఎక్కడా కనిపించడం లేదు. అక్కడ వైసీపీకి నాయకత్వం లేకుండా పోయింది.అది బీసీల నియోజకవర్గం కావడం మత్స్యకార వర్గానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ వర్గానికి చెందిన విడుదల రజనీ అయితే మంచి అభ్యర్థి అవుతారని వైసీపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు.. 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.

రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

# విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశాం

విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. అరెస్ట్ అయిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా ఉన్నట్లు సమాచారం.విజయవాడ శివారులోని కానూరు న్యూ ఆటోనగర్‌లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో మావోయిస్టులు ఆశ్రయం పొందుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన భద్రతా బలగాలు ఆ భవనాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో ఒకేచోట 27 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది మహిళలు ఉండటం గమనార్హం. వీరంతా ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన కూలీల ముసుగులో ఎవరికీ అనుమానం రాకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యాదర్శి తిప్పిరి తిరుపతి బృందం ఉన్నట్టు తెలుస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని ఫ్యాక్టరీలు, టింబర్ డిపోలలో ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పనిచేస్తుంటారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టులు, వారిలో కలిసిపోయి ఆశ్రయం పొందారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో కలిపి మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా అధికారికంగా ప్రకటించారు. గత నెల రోజులుగా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు ఆయన వెల్లడించారు.తాజాగా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజే కూడా ఉన్నారు.

ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు జరగడం, ఛత్తీస్‌గఢ్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో, అక్కడి నుంచి తప్పించుకున్న మావోయిస్టులు ఏపీలోని అంతర్గత ప్రాంతాల్లోకి ప్రవేశించి ఉంటారని అధికారులు

అనుమానిస్తున్నారు.ప్రస్తుతం మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరికి ఎవరు సహకరించారు, ఏవైనా దాడులకు ప్రణాళికలు రచించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, వారి నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో మావోయిస్టుల కార్యకలాపాలు ఉద్ధృతంగా ఉన్న రోజుల్లో కూడా ఏపీలోని ఒక నగరంలో ఇంత పెద్ద సంఖ్యలో నక్సల్స్‌ను అరెస్ట్ చేయడం ఇదే తొలిసారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఘటనతో రాష్ట్ర పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు.

# నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో పాటు, కోయంబత్తూరులో జరిగే రైతుల సదస్సులో పీఎం కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేయనున్నారు.ఈ పర్యటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "నవంబర్ 19న పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణుల వద్దకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. సత్యసాయి బాబా సమాజ సేవను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం, ప్రధాని బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం చేరుకుని, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. అనంతరం 10:30 గంటలకు జరిగే శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా గౌరవార్థం ఒక స్మారక నాణెం,

ప్రత్యేక స్టాంపులను విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.అక్కడి నుంచి ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు బయలుదేరి వెళతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు 'దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు 2025'ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా పీఎం కిసాన్ పథకం 21వ విడత కింద రూ. 18,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి సుమారు 50,000 మంది రైతులు, నిపుణులు పాల్గొననున్నారు.

# ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- మొదటి పేజి తరువాయి

లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. "నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు" అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్.. ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మొదటి పేజి తరువాయి

సభ్యుడు మాద్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ఈరోజు ఉదయం కూంబింగ్ చేపట్టాయని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు.

**గెరిల్లా దాడుల వ్యూహకర్త..**

చిన్న వయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీకి ఎంపికైన హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరొందారు. ఆయన స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ హిడ్మా పనిచేశారు.

**మృతులు..**

మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్.

# పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ

- మొదటి పేజి తరువాయి

సచిన్‌ను కలవడం ఒక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భేటీలో క్రికెట్, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి, శ్రీ సత్యసాయి బాబా బోధనలు వంటి పలు అంశాలపై చర్చ జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా క్రికెట్ ఆటలో కాలక్రమేణా వచ్చిన మార్పులు, సచిన్ అద్భుతమైన కెరీర్‌కు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇరువురూ పంచుకున్నట్లు లోకేశ్ వెల్లడించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలను, ముఖ్యంగా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సచిన్‌కు వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రస్తావించినట్టు తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన జీవితం, బోధనలు, మానవాళికి ఆయన అందించిన నిస్వార్థ సేవ గురించి కూడా తాము మాట్లాడుకున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.రేపు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, తదితర ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమం కోసం నారా లోకేశ్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. సచిన్ కూడా పుట్టపర్తి సత్యసాయిబాబా ఆరాధకుడు కావడంతో, ఆయన కూడా పుట్టపర్తి విచ్చేశాడు. ఈ క్రమంలోనే సచిన్ ను నారా లోకేశ్ కలిశారు. లోకేశ్ వెంట మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ కూడా ఉన్నారు.

# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- మొదటి పేజి తరువాయి

కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- మొదటి పేజి తరువాయి

రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడ దని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లవ్రోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఇరువురు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

# ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

- మొదటి పేజి తరువాయి

లేఖ రాశారు. పోలీసుల నుంచి వివరాలు అందిన వెంటనే ఈడీ అధికారులు తమ విచారణను అధికారికంగా ప్రారంభించనున్నారు.ఐ-బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవికి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా భారీగా నిధులు అందినట్లు గతంలో పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, ఓ క్రిప్టో వాలెట్ నుంచి రవికి చెందిన ఎన్నారై ఖాతాకు ప్రతి నెలా రూ.15 లక్షలు బదిలీ అయినట్లు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విదేశీ నిధుల ప్రవాహం, హవాలా లావాదేవీలపై ఈడీ దృష్టి సారించింది.

ఇప్పటికే పోలీసులు నిందితుడు రవికి చెందిన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3.5 కోట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ ఎంట్రీతో నిందితుడి బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరగనుంది.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- మొదటి పేజి తరువాయి

లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని విజయ్ కుమార్ అన్నారు.

# ఇళ్ల స్థలాల పంపిణికి అర్హులైన పేదలను గుర్తించండి

**అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 18,**పలమనేరు మున్సిపల్ పరిధిలో ఇంటిపట్టాల పంపిణీకి అర్హులైన పేద లబ్ధిదారుల జాబితాను వెంటనే సిద్ధం చేయాలని శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. పట్టణం లోని ఆయన కార్యాలయంలో రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారులతో మంగళవారం ఆయన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబందించి టౌన్ హాల్,డ్రైనేజీ, చెరువు అభివృద్ధి పనుల తదితరుల అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇప్పటిదాకా పేదల నుంచి ఇళ్లస్థలాల కోసం అందిన అర్జీలను పారదర్శకంగా పరిశీలించి నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.ఇదివరకే స్థలాలు కలిగి ఇంటి రుణాలు అవసరమైన లబ్ధిదారులను సైతం వార్డు వారీగా గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని తెలిపారు.అతి త్వరలో పేదలకు పట్టాలు పంపిణీ చేసేలా అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమీక్షలో తహసీల్దార్ ఇన్భనాథన్,మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి,డీఈ సురేష్,ఏఈ స్నేహప్రియా,టీపీఎస్ ఇందిరా,సర్వేయర్ ఆంజనేయులు తదితరులున్నారు.

# జోనల్ ఏరియా కోఆర్డినేటర్ దీపక్ రెడ్డిని కలిసిన గాలి మురళి నాయుడు



**శ్రీకాళహస్తి , పెన్ పవర్,నవంబర్ 18 :**శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు,తిరుపతి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దీపక్ రెడ్డిని కలిసి,తాము 21 సంవత్సరాలుగా పార్టీ అధ్యక్షులుగా వైస్ ఎంపీపీగా మరియు తమ కుటుంబం నుంచి జెడ్పిటిసిగా అనసూయమ్మ మరియు మా గ్రామానికి చెందిన ఎంపీపీ కోవిపోలమ్మ,దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో నాలుగు దఫాలుగా మండలంలోని తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీలు,సర్పంచులు,జడ్పీటీసీలను మండలానికి అందించిన ఘనత తమ కుటుంబానికి ఉందని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించిందని దీపక్ రెడ్డికి వివరించారు.అనంతరం బయోడేటాను ఇవ్వమని కోరగా దీపక్ రెడ్డికి బయోడేటాను అందించి, శాలువాతో సత్కరించగా మీకు తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ప్రాణాలను కాపాడడం కంటే పవిత్ర కార్యం మరొకటి లేదు

**జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు.**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )నవంబర్ 18** సాటి మనిషి ప్రాణాలను కాపాడడం కంటే పవిత్రమైన కార్యం మరొకటి లేదని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల కరెస్పాండంట్ కె కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి శాఖ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నందు 400 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ ప్రాణాపాయం ఉంటుందో అక్కడ రెడ్ క్రాస్ ప్రాణాలను కాపాడేందుకు ముందుంటుందని అన్నారు. కేవలం రక్తసహాయమే కాకుండా ప్రాథమిక చికిత్స, విపత్తు నిర్వహణలో శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ , కావలి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మరియు జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కళాశాలల కన్వీనర్ పి సాయి కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ పాఠశాలల కన్వీనర్ జి హరినాథ్ మరియు రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# తెల్లదొరలకు నిద్రలేకుండా చేసిన ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 18,**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి)ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ సమీపంలోని ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఝాన్సీలక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతి ఉత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి ఎబివిపి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ మరియు పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్ మాట్లాడుతూ.. తెల్లదొరలకు నిద్రలేకుండా చేసిన దీరావనిత ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు.ఆ మహానుభావురాలి అసలు పేరు మణికర్ణిక అని 1828వ సంవత్సరం నవంబరు 19న మహారాష్ట్రలోని వారణాసిలో జన్మించిందని, తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే, భాగీరథీబాయిలు అని అన్నారు.ఆమె తల్లి చాలా తెలివైనదీ, ఆధ్యాత్మిక ధోరణి మెండుగా ఉండి లక్ష్మీబాయిని ముద్దుగా మను అని పిలుచుకొంటూ చిన్నప్పటి నుండీ కత్తిసాము,గుర్రపుస్వారీ,తుపాకీ పేల్చడం వంటి విద్యలంటే మనూకు మక్కువ ఎక్కువ.ఖడ్గం ధరించి,కళ్ళెం బిగించి గాలి విసురుకు ఉవ్వెత్తుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానాసాహెబ్ వెంట మనూబాయి దూసుకొని పోయేదని అన్నారు. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైందని,దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది అని ఝాన్సీలో మే 10, 1857లో మీరట్ లో భారత సిపాయిల తిరుగుబాటు మొదలయిందని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మొదటి తిరుగుబాటుగా నిలిచిందని,ఈ సమయంలో ఝాన్సీ లక్ష్మీబాయి ముఖ్య పాత్ర పోషించారని,పందులంటే ముసల్మానులకు ద్వేషమని, హిందువులకు ఆవులంటే పవిత్రమైనవని తెలిసినా కాని,వాళ్ళు యుద్ధములో తుపాకి గుండ్లు తగలకుండా వేసుకొనే తొడుగులకు, వాళ్ళు వాడే తుపాకీలకు పందులు,ఆవుల కొవ్వుని పూసారు. బ్రిటిష్ అధికారులు వాళ్ళను వాటిని వాడవల్సిందిగా బలవంత పరిచి, ఎవరైతే వినలేదో వాళ్ళని శిక్షించడం మొదలుపెట్టారు అని ఇంతలో, మే 1857లో భారతదేశం ఉత్తర ఖండంలో మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం మొదలైందని ఈ క్లిష్ట పరిస్థితులలో ఆమె తన సత్తాని చాలా వేగంగా ప్రదర్శించి, ఝాన్సీ యుద్ధానికి సేనలను సమర్థవంతంగా తయారుచేసింది.ఈ సమర్థత వలన లక్ష్మీబాయి మధ్య కాలంలో వచ్చిన సామ్రాట్ల కలవర సమయములో కూడా ఝాన్సిని శాంతి యుతంగా ఉంచి 1858 మార్చి 23లో బ్రిటిష్ బలగాలు ఝాన్సీని ఆక్రమించుకున్నప్పుడు ఆమె యుద్ధ వీరులతో కలిసి లొంగకూడదని నిర్ణయించుకొని యుద్ధము సుమారు రెండు వారాలు జరిగి ఆమె తన బలగాలను తన చుట్టూ ఏర్పరచుకొని బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా చాలా భయంకరంగా యుద్ధం చేసి బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించింది. మొట్టమొదటి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి బ్రిటిష్ వాడి తూటాలకు యుద్ధభూమిలో దేహమైన ప్రాణమైన ఈ భరతమాతకే సమర్పణమంటూ భరతమాత ఒడిలో తుది శ్వాస విడిచింది. ఎంతో త్యాగము సాహసము చేసి మహిళ అంటే పూలు కాదు నిప్పు రవ్వలు భారత వీర మహిళలు అంటూ గుర్తుచేసి నేటి యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచిన లక్ష్మీబాయి జీవిత చరిత్రను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.భారతదేశ భోగంతో కాదు త్యాగంతో నిండిందని ఇలాంటి ఎంతోమంది స్వతంత్ర వీరుల త్యాగ ఫలితమే మన స్వతంత్రమని స్వతంత్ర భారతావనిలో మన వంతు మనం ఏ దేశం కోసం సమయం ఇచ్చి దేశం కోసం ఆలోచన చేస్తూ నిత్యజీవితం కోసం జీవితం దేశం కోసం అని చెప్పిన వివేకానందుని మాటను మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఏబీవీపీ నాయకులు వంశీకృష్ణ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శతాయు ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఫైల్స్ కు ఉచిత వైద్య శిబిరం



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 18**నవంబర్ 20 వరల్డ్ ఫైల్స్ డే సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ వీధిలో గల శతాయు ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఫైల్స్ కు సంబంధించిన వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీఫ్ యానో రెక్టికల్ సర్జన్ డాక్టర్ అనిల్ మునునూరు ఎమ్మెస్ ( ఆయుర్వేదిక్ ) ఒక ప్రకటనలో తెలియజేశారు. వరల్డ్ ఫైల్స్ డే సందర్భంగా ఈనెల 20 నుండి 30వ తేదీ వరకు తమ హాస్పిటల్ లో ఫైల్స్,ఫిషర్ ఇన్ ఎనో,ఫిష్టులా లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై వ్యాధులకు ఓపితో పాటు ఉచిత మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్జరీ లపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఫైల్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో సర్జరీలకు మొదటగా రిజిస్టర్ చేయించుకున్న 25 మంది కి మాత్రమే 50 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని తెలియజేశారు. నాయుడుపేట పట్టణంతో పాటు చుట్టుపక్క మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పూర్తి వివరాలకు 79010 33399 సెల్ నంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధించాలి-ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 18**ప్రజా ప్రతినిధులు,అధికారులు సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు.మంగళవారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. గ్రామపంచాయితీ లలో పారిశుధ్యన్ని,మెరుగుపరిచి స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని సూచించారు.అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రహదారులు,ఆలయాలు, పాఠశాలల్లో మొక్కల పెంపకం చేపట్టి వాటిని సంరక్షించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకొని సమన్వయంతో పని చేసి అభివృద్ధి సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిడిఓ జాలిరెడ్డి,ఎంపీడీఓ కె.సురేష్ బాబు,పలువురు సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు,గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి కాలువకు సోమశిల జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యేలు కాకర్ల, కావ్య,

సంగం వద్ద సోమశిల జలాలు విడుదల ు రైతాంగంలో ఆనందం వెల్లువ.
రెండోవ కారు పంటకు నీటి అందుబాటు: సోమశిల నుంచి కావలి కాలువకు జలాలు.





కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 18న

సంగం వద్ద కావలి కాలువకు సోమశిల జలాలను విడుదల చేసి, రెండోవ ఫేస్ లో రబ్బి పంటలకు నీటిని అందించేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ,కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మరియు సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రజాప్రతినిధులు జలవిడుదలను అధికారికంగా ప్రారంభించి, రైతాంగంలో ఆనందం వెల్లివిరిసెల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత మంత్రి నారా లోకేష్ బాబు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడి అన్ని ప్రాజెక్టులు, చెరువులలో పుష్కలంగా నీరు నిండిపోయి నిండుకుండలను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పుష్కల వర్షాల వరదతో ఎన్నడూ లేని విధంగా రెండోవ కారు పంటకు నీరు విడుదల చేయడం రైతులకు ఎంతో ఆశాజనకమని, ఇది వ్యవసాయ రంగానికి పునర్జీవం నింపే నిర్ణయమని తెలిపారు. అలాగే రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలను కూడా ఆయన వివరించారు. రేపు రెండో విడతగా రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో 5,000 రూపాయలు జమ చేయనున్నదని, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా అదనంగా 2,000 రూపాయలు రైతులకు చేరనున్నాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల మద్దతుతో రైతుల భుజాలపై ఉన్న ఆర్థికభారం కొంతవరకు తగ్గి, పంట సాగు మరింత సులభమవుతుందని అన్నారు. అదేవిధంగా జల్ జీవన్ మిషన్ ద్వారా సోమశిల జలాలను ఉదయగిరి నియోజక వర్గంలోని ప్రతి ఒక్క ఇంటికి త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ల సమస్యలు పరిష్కరించాలి...

డి.ఎం.హె.ఓ. కి వినతి పత్రం అందజేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు.



**నెల్లూరు (పెన్ పవర్ )- నవంబర్ 18**ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డి.ఎం.హె.ఓ డాక్టర్ వి. సుజాత ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ భాను మహేష్ మాట్లాడుతూ గత వారంలో వచ్చిన 8 %జూఎ% సర్క్యులర్ పెట్టడం న్యాయం కాదని అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ పల్లె ల పరిధిలో ప్రస్తుతము జిల్లా సి హెచ్ ఓ ఎస్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఇన్సెంటివ్స్ అనేవి మా సాలరీ లో భాగం అని, సాలరీ సాలరీ లానే ఇవ్వాలని,8 %జూఎ% ఎఫ్ ఆర్ ఎస్ డిపార్ట్మెంట్ లో ఎక్కడ ఎవరికి లేదు అని ఇది వేయడానికి జిల్లా సి హెచ్ ఓ ఎస్ రెడీ గా లేరన్నారు. ఇది గత 2 సంవత్సరాలుగా హెూల్డ్ లో ఉంది అని దీని మీద ఈ సంవత్సరము జరిగిన ప్రొటెస్ట్ లో భాగంగా వ్రాతపూర్వకంగా సి ఎఫ్ డబ్ల్యూ ఏపీ హెూల్డ్ చేశారు అన్నారు. దీని మీద ఉన్న ఇబ్బందులను ఏపీ ఎంసీఏ నాయకులతో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటాము అని తెలిపారు. ఇలా ఒక్కసారిగా సర్క్యులర్ ఇవ్వడం సి హెచ్ ఓ ఎస్ కు భయాందోళనలు గురి చేసిందని దీనిని వెంటనే తీసివేసి ఫిక్స్డ్ పే చేయాలని అలాగే రూట్ లెవెల్ లో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయాలని కోరారు.

జిల్లాలో సి హెచ్ ఓ ఎస్ కు రావలసిన రెంట్స్ ,ఎలక్ట్రిసిటీ బిల్లులు, జేఏఎస్ అమౌంట్, ఈ హెచ్ ఆర్ చేయడానికి ఉన్న టెక్నికల్ ఇబ్బందులు మరియు నెలలో ఒకసారి సి హెచ్ ఓ ఎస్ సమస్యలను తెలుసుకోవడానికి డి ఎం హెచ్ ఓ తో మీటింగ్ ఏర్పాటు పలు అంశాలమీద డిఎంహెచ్వో తో మాట్లాడడం జరిగిందని తెలిపారు. స్పందించిన డి ఎం హెచ్ ఓ మీ సమస్యలను పై అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ భాను మహేష్, ప్రధాన కార్యదర్శి రబేకా, నాయకులు హనుమా నాయక్, ప్రశాంతి, సుమాంజలి, అఖిల, మరియు మబ్జాని తదితరులు పాల్గొన్నారు.

# కొండపై అన్నమయ్య ఇంటిని పునఃనిర్మించాలి : విజయ శంకర స్వామీజీ



**తిరుమల/పెన్ పవర్/నవంబర్ 18**
తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమయ్య గృహాన్ని, విగ్రహాన్ని, హనుమంతుని విగ్రహాన్ని పునర్నిర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర్ స్వామీజీ డిమాండ్ చేశారు. అన్నమయ్య పీఠం ఆధ్వర్యంలో పలువురు పీఠాధిపతులతో మంగళవారం సమావేశ నిర్వహించారు. స్థానిక యెశోద నగర్ లోని వేమన విద్యాల కేంద్రం వద్ద జరిగిన సమావేశం అనంతరం, పీఠాధిపతులు భక్తులతో కలిసి, టీటీడీ పరిపాలన భవనం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిటిడి అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ శంకర్ స్వామీజీ మాట్లాడుతూ అన్నమయ్య కళాపీఠం ఆధ్వర్యంలో తిరుమల భక్తులు సమస్యలపై నవంబర్ 18 వ తేదీ నుండి 2026 మే రెండోవ తేదీ అన్నమయ్య జయంతి వరకు, దేశవ్యాప్తంగా శాంతియుధ్యాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రచార కార్యక్రమం వల్ల నిర్వహిస్తూ భక్తుల సమస్యలు తెలుసుకుంటామని, ఈ కార్యక్రమంలో భక్తులు భాగ్యస్వామ్యం కావాలని సూచించారు. తిరుమల కొండపై కూల్చేసిన అన్నమయ్య గృహము, అన్నమయ్య విగ్రహము, హనుమంతుని విగ్రహాన్ని పున్నర్నిర్మించాలని కోరారు. టీటీడీ అనుబంధ ఉన్న క్షేత్రాలలో అఖండ హరినామ సంకీర్తన చేపట్టాలని, ఆధ్యాత్మిక గురువులకు, కళాకారులకు పదివేల రూపాయలు గౌరవ వేతనంతో పాటు, బస్సు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని దేవాలయాలలో స్వామీజీలకు, మఠాధిపతులకు, పీఠాధిపతులకు, గురువులకు, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించాలని, అన్ని దేవాలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. సాధువులకు సాధుభవనం, కళాకారులకు గురువులకు సాంస్కృత భవనం నిర్మించాలని, మాలధారణ గురువులకు ప్రత్యేక దర్శనంతో పాటు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా టిటిడి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిర్వహించే శాంతియుధ్యాల అనంతరం 2026 మే రెండోవ తేదీ తిరుపతి టీటీడీ పరిపాలన భవనం ఎదుట వేలాది మంది భక్తులతో కలిసి ధార్మిక సమ్మేళనం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండన్న పీఠం పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి, అన్నమయ్య కళాపీఠం గురు సాధన సమితి కార్యదర్శి మల్లిక వల్లభన్, అన్నమయ్య కళాపేతం కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు రామప్ప స్వామి, ప్రధాన కార్యదర్శి శ్యామప్ప స్వామి, సాదు పరిషత్ జాతీయ అధ్యక్షులు భాగ్యేశ్వర స్వామి, అన్నమయ్య కళాక్షేత్రం రాష్ట్ర అధ్యక్షులు దయానంద స్వామి, ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటేష్, సానా నూకరాజు, బ్రహ్మచారి మాల్యానంద స్వామి, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనంతో బాటు వ్యాసరచన పోటీలు



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 18,**పట్టణంలోని శాఖా గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు, వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఆలోచన శక్తిని,ఆసక్తిని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఉపయోగపడ తాయని,కావున విద్యార్థులు పాల్గొనడం వలన ఆలోచన శక్తిని ఒక లక్ష్యం వైపు పెట్టడానికి సాధ్యమవుతుందని గ్రంథాలయ అధికారి హేమకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది.కాగా విజేతలకు బహుమతులను ముగింపు సమావేశాలలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఎస్సీఎస్టీల సమస్యలపై బాధితుల తరపున ఆర్డీవోకు వినతిపత్రం



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 18,**ఎస్సీఎస్టీల సమస్యలపై బాధితుల తరపున ఆర్డీవోకు వినతిపత్రం అందించినట్లు జిల్లా బీఎస్పీ నాయకులు శివాడి గోవిందయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బైరెడ్డిపల్లి మండలం,వెంగంవారి పల్లి దళితుల ఇళ్లను కూల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వినతిపత్రాన్ని భాదితులతో కలసి అందించామన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలమనేరు రెవెన్యూ డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. వెంగంవారిపల్లెలో మాల మాదిగలను అదే గ్రామంలోని భూస్వామి వెంకటగౌడ్ కూల్చి వేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో భవాని మాట్లాడుతూ.. బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తానని వచ్చేవారం మంగళవారం ఖచ్చితంగా గ్రామాన్ని పర్యటిస్తానని పరిశీలన చేసి ఇళ్లను కూల్చిన వారిపై కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని బాధితులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆర్డీవోకు ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో శివాడి గోవిందుతో బాటు కత్తి శ్రీనివాసులు,జి.శంకరప్ప,బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి పై టీటీడీ బోర్డు కీలక నిర్ణయం.



**తిరుమల/పెన్ పవర్/నవంబర్ 18**డిసెంబర్ 30 నుండి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలుసీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు ప్రాధాన్యతమొత్తం 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే దర్శనందింతో సామాన్య భక్తులకు ఎంతో మేలుమొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు
జనవరి 2 వ తేది నుండి 8వ తేది వరకు రోజుకు 15వేల రూ.300 దర్శన టిక్కెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యూలర్ పద్ధతిలో కేటాయింపుమొదటి మూడు రోజులకు ఈ-డిప్ ద్వారా కేటాయింపు
నవంబర్ 27 నుండి డిసెంబర్ 01 వ తేది వరకు దర్శన టోకెన్ల రిజిస్ట్రేషన్ కు అవకాశండిసెంబర్ 2న డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లు కేటాయింపుటీటీడీ వెబ్ సైట్, యాప్, వాట్సాప్ ద్వారా పారదర్శకంగా టోకెన్ల జారీకి రిజిస్ట్రేషన్లకు అవకాశంజనవరి 6,7,8 తేదిల్లో తిరుమల, తిరుపతి స్థానికులకు రోజుకు 5వేల టోకెన్లు కేటాయింపుఆన్ లైన్ లో ముందు బుక్ చేసుకున్న వారికి ముందు ప్రాతిపదికన టోకెన్లు కేటాయింపుపది రోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

# నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి ఆదే పద్ధతిలోనే సమాధానం చెప్పితీరుతాం

మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ స్పష్టం



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 18,**రెడ్ బుక్ రాజ్యాంగంతో నారా లోకేష్ విధ్వంసం సృష్టిస్తున్నారని,దీనికి అదే పద్దతిలో సమాధానం చెప్పి తీరుతామని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ స్పష్టం చేసారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...
గంగవరం మండలంలోని గండ్రాజుపల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినం నాడు జరిగిన ఘర్షణలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను కొట్టి అన్యాయంగా వారిపైనే కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జరిగిందని,టీడీపి రౌడీలు మహిళలపై దాడులు చేసినా కూడా వైయస్ఆర్సీపీ సానుభూతి పరులనే నెపంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుని పోలీసులు తీసుకోకుండా చట్టం టీడీపీనాయకులకే చుట్టం అన్నట్టు వ్యవహరించారన్నారు. ఈ అక్రమకేసులో రెండు నెలలపాటు జైలుశిక్ష అనుభవించి మంగళవారం బెయిల్ పై విడుదలైన వైఎస్ఆర్సీపీ నాయకులను ఆయన పరామర్శించారు.
అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని,రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని,దీనికి పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని,మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని ఆయన హితవు పలికారు.ఇందులో మండల వైసీపీ ఉపాధ్యక్షులు మంజునాథరెడ్డి, నాయకులు చంద్రప్ప, ప్రహ్లాద,గిరిరాజా రెడ్డి,రమేష్ రెడ్డి,సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 72వ అఖిలాభారతసహకారవారోత్సవాలు



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 18.** బుచ్చి. మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు మరియు మహిళా సాధికారత, సహకార సంస్థల యొక్క బలోపేతం అనే అంశంపై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారు... ఈ సందర్భంగా చైర్పర్సన్ గారు మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మహిళలకు పెద్దపీట వేశారని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు... ప్రతి మహిళ కూడా పొదుపులో ఉండాలని, పొదుపులో లేని వాళ్లను ఆర్పీల ద్వారా పొదుపులో చేర్చాలని, పొదుపు ద్వారా వచ్చే లోన్స్ అన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు... పొదుపు మహిళలకు పొదుపు సంఘాల్లో ఏవైనా సమస్యలు ఉంటే, మీరందరూ కలిసి కూర్చొని ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని, మీ సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో మెప్మా సీవో నర్మద గారి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు... బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉండే మెప్మా, ఆర్పీలు, అందరికీ అందుబాటులో ఉంటారని, బాగా పని చేస్తారని తెలియజేశారు... అదేవిధంగా మహిళల పట్ల మన ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు చాలా సపోర్ట్ గా ఉన్నారని, ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్తే, వాటిని పరిష్కరిస్తారని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, డి సి ఓ గురవప్ప, తిరుపాల్ రెడ్డి , సుభాషిని, సి ఓ నర్మద, మహేష్, టీఆర్ఎస్ అధ్యక్షులు, ఆర్పీలు, పాల్గొన్నారు....

# షిరిడి సాయిబాబా మందిరం నందు ఘనంగా అన్నాభిషేకం



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 18** బుచ్చి. గాంధీనగర్ లో శిరిడి సాయిబాబా మందిరం నందు మాసాంతర మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రా అభిషేకం భాగంగా మంగళవారం రోజున మాస శివరాత్రి సందర్భంగా సే అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి అన్నాభిషేకము ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పూజారి హరి స్వామి జయరామకృష్ణ మరియు భక్తులు పాల్గొన్నారు

# మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషా ను కలిసిన మహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్



గూడూరు, పెన్ పవర్,నవంబర్,18: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ వి. ఖాదర్ బాషా ను పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ, త్వరలో నెల్లూరులో వైసీపీ మైనారిటీ విభాగం భారీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశానికి తాను హాజరుకానున్నానని చెప్పారు.
ప్రతి నాయకుడు, కార్యకర్త జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో, చిత్తశుద్ధితో కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక, కక్షపూరిత పాలనను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యలకు న్యాయం జరిగేలా చూడడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.
త్వరలో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మైనారిటీ నాయకులతో కలిసి కలుసుకునే కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నట్టు ఖాదర్ బాషా తెలిపారు. అనంతరం మగ్దూమ్ ఖాదర్ బాషా ను శాలువాతో సత్కరించారు

# ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చొరవతో గూడూరు లో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,18:**పట్టణ అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను విస్తరిస్తూ, గూడూరు 2వ పట్టణంలోనూ కొత్తగా వెలుగులు నిండిపోయాయి. కోర్ట్ సెంటర్ నుండి సీవీజీ సెంటర్ వరకూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కీలక పాత్ర ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు.
ఇటీవల 70 లక్షల రూపాయల ఖర్చుతో గూడూరు 1వ పట్టణంలోని సంగం థియేటర్ నుండి యమహా షోరూమ్ వరకు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించిన విషయం తెలిసిందే. అదే దిశలో 2వ పట్టణం వెంకటగిరి రోడ్‌లో కూడా ఆధునిక లైటింగ్ సదుపాయాలు కల్పించడం పట్ల పడమర గూడూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
రాత్రివేళల్లో పట్టణం అంతా వెలుగులతో కళకళలాడుతుండటం పట్టపగలును తలపిస్తోందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ను ప్రశంసించారు.

# ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు ఆపాలి - సీపీఐ డిమాండ్



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,18:** దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో దాడులు మితిమీరాయని విమర్శించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం సీపీఐకి పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు.సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ బీజేపీ-ఆర్ఎస్ఎస్ దళాలు హిందూత్వ అజెండాకై ముస్లిమ్స్, క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు.ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ ఎన్సిఆర్బి%-%2023 ప్రకారం ఎస్సీలపై 57,789, ఎస్టీలపై 40,600, మహిళలపై 4.48 లక్షల కేసులు నమోదయ్యాయని తెలిపారు. కులగణనను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.సీపీఐ, బీఎస్పీ, యూనియన్ల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే అన్నదాత సుఖీభవ కార్యక్రమం



**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 18:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో రైతులకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించుటకు మంగళవారం డి ఎం, ఎం. నాగార్జునసాగర్ ఆధ్వర్యంలో నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణం మండపం నందు జరుగును. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుచు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డా.నెలవల. విజయ్ శ్రీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఓజిలి 4504 మంది రైతులు, తడ 3301, డివి సత్రం 5323, నాయుడుపేట 4358, పెళ్లకూరు 4938, సూళ్లూరుపేట 4139 మొత్తం ఆరు మండలాల్లో 26,563 మంది రైతులకు ఏ డి ఎస్ బి మరియు పిఎం కిసాన్ ద్వారా 17. 9229 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులు లబ్ధి పొందనున్నారని,ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, రైతులు ,ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డిఎం నాగార్జున సాగర్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ అధికారి జె. గణేష్, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లారీ గోపి యాదవ్, సొసైటీ డైరెక్టర్ గోపాల్, టిడిపి నాయకులు గంగా బత్తిన. శ్రీనివాసులు, కే. వెంకటాచలపతి, జి భాస్కరయ్య, సిహెచ్.పెంచలయ్య, కిలారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చౌకు దుకాణం ఆకస్మిక తనిఖీ...



**పెళ్లకూరు,పెన్ పవర్, నవంబర్ 18:** పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామము నందు చౌకు దుకాణం నంబర్ 0943021 నందు డీఎస్ఓ. శేషాచలం ఆదేశాల మేరకు పెళ్లకూరు మండల తాసిల్దార్ హరికృష్ణ తన బృందంతో మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుచు చౌక దుకాణం నందు బియ్యం 14 బస్తాలు, చక్కెర 23 ప్యాకెట్లు, రాగులు 162 కేజీలు ఉన్నాయని, షాపులో ఉన్న సరుకులకు ఆన్లైన్ అందు గల సరుకుల వివరాలకు ఎలాంటి తేడా లేదని, గ్రామంలో రేషన్ కార్డుదారులను విచారించగా పలువురు సరుకులు సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందని స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది తెలియజేయడం జరిగింది , కార్యక్రమంలో ఆర్ ఐ సంతోష్ బాయ్, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల సహకారంతో మన బ్యాంకు ను అభివృద్ధి చేస్తాం అని పిలుపునిచ్చిన చైర్మన్ ఖాదర్ భాషా



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 18 :** ప్రతి సంవత్సరం నవంబర్ 14 వ తేది నుండి 20 వ తేది వరకు జరుపబడు అఖిల భారత సహకార వారోత్సవాల లో భాగముగా అనగా 18.11.2025 వ తేది మంగళవారం రాష్ట్ర సహకార శాఖ వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఆవరణలో తిరుపతి జిల్లా సహకార శాఖ తరపున శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ కో ఆప్ ఆఫీసర్ శ్రీ విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు పాలకమండలి చైర్మన్ %షా%. ఖాదర్ బాషా అధ్యక్షతన మరియు పాలకమండలి సభ్యులు, బ్యాంకు సి ఈ ఓ ధనంజయులు, అకౌంటెంట్ రవి.తదితరులు అందరు సహకారపతాకమునకు పూజ నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు.చైర్మన్ ఖాదర్ భాషా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మరియు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో ఈ బ్యాంకును అభివృద్ధి చెందుటకు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు తోడ్పడాలని , అలాగే అన్ని బ్యాంకులు కన్నా తక్కువ వడ్డీకే బంగారు తాకట్టు రుణం అందిస్తున్నామని , ఈ సదాఅవకాసం పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## లీడర్లు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల కు శిక్షణ.




**కావలి :పెన్ పవర్ – ( ఆర్సీ ఇంచార్జ్ ) నవంబర్ 18** కావలి మండల మహిళా సమాఖ్య సమావేశం హాలు నందు కావలి మండలంలోని మహిళా రైతులకు సంబంధించిన లీడర్లు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల కు మంగళవారం ఏపీఎం పివి కృష్ణారావు సారధ్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి ఏ లలిత, మరియు హార్టికల్చర్ ఆఫీసర్ సుధామయి, హాజరై మహిళా రైతులకు అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ కు శాఖ ల ద్వారా రైతులకు ఇస్తున్నటువంటి వివిధ పథకాలు మరియు సబ్సిడీలు అలాగే సాగులో పాటించవలసినటువంటి మెలకువలు గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ ఎఫ్.పి.వో తరపున చేపట్ట వలసినటు వంటి మార్కెటింగ్ మరియు ప్రొక్యూర్మెంట్ కి సంబంధించి త్వరలో రిజిస్ట్రేషన్ %డ% లైసెన్స్ ప్రాసెస్లను కంప్లీట్ చేసి పూర్తిస్థాయి సేవలను అందించేలా చూస్తామని త్వరలోనే కస్టమర్ హయ్యర్ సెంటర్ ను కూడా ప్రారంభించే విధంగా కలెక్టర్ మరియు డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కార్యాచరణ మొదలుపెట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ సిసి వెంకటేశ్వర్లు, మరియు శసీసీ లు %ంచ% రసూల్,బి.ప్రసాద్, చిరంజీవి, శివయ్య, మరియు అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గొడవలు వద్దు-రాజీ మార్గం ముద్దు




**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.**
పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా...వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి...ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయిు మీరే తేల్చు కో%శీ%డి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...?
డిసెంబర్ 13 వ తారీఖున గుంటూరు వి అజేసీజ్ కోర్టులో మెగా లోక్ అదాలత్" ఉంది కాబట్టి ... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును.
రాజీపడదగ్గ కేసులు. 1.యాక్సిడెంట్ కేసులు
2.కొట్టుకున్న కేసులు
3.చీటింగ్ కేసులు
4.చిట్ ఫండ్ కేసులు
5.భూ తగాదాలు కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి...
ఈ మెగా లోకదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.రాజీ పడదలచుకున్న ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని పాత గుంటూరు పోలీస్ స్టేషన్ కు రాగలరు.
రాజీ మార్గమే రాజ మార్గము.
అంటే, చిన్న చిన్న సమస్యలకు కూడా కోర్టులకు, పంతాలకు పోకుండా రాజీ మార్గంలో పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని అర్థం.
ఇలా చేయడం వల్ల
విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుంది, ఇరువర్గాలు సంతోషంగా ఉండవచ్చు, అంతేకాక సంబంధాలు చెడిపోకుండా ఉంటాయి.
సమయం, డబ్బు ఆదా: కేసుల వెంట పడటం వల్ల సమయం, డబ్బు వృధా అవుతాయి. రాజీ పడటం వల్ల ఈ నష్టాన్ని నివారించవచ్చు.
ఇరువర్గాల విజయం: రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఇద్దరికీ నష్టం ఉండదు, ఇద్దరూ గెలిచినట్లే.
సంబంధాల పరిరక్షణ: కోర్టులకు వెళ్లడం కంటే రాజీ మార్గం అనుసరించడం వల్ల ఇరుగుపొరుగుతో లేదా సంబంధీకులతో ఉన్న సంబంధాలు చెడిపోకుండా ఉంటాయి.
శాంతియుత పరిష్కారం: కక్షలు, కార్పణ్యాలకు తావులేకుండా శాంతియుతమైన పరిష్కారం లభిస్తుంది.

## విద్యుత్ స్థంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగించాలి..కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తీ చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్గించేలా విధ్యుత్ స్థంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఏటి అగ్రహారం, శ్యామల నగర్, నాయుడుపేట తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగంగా చేపట్టకుంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కనుక ఇంజినీరింగ్ అధికారులు తమ పరిధిలోని జరిగే పనులను నిర్దేశిత గడువు మేరకు, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే ప్రధాన రోడ్ల వెంబడి విధ్యుత్ స్తంభాలకు వివిధ రకాల కేబుల్స్ వేలాడుతూ ప్రజల, వాహనాల రాకపోకల సమయంలో అడ్డుపడి ప్రమాదకరంగా మారుతున్నాయని, వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శ్యామల నగర్ లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన భవనంను పరిశీలించి, పట్టణ ప్రణాళిక సచివాలయ కార్యదర్శులు భవన నిర్మాణ సమయంలోనే నిర్దేశిత అనుమతి పొందిన ప్లాన్ మేరకు నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు.
పర్యటనలో ఈఈలు విష్ణు, కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో సర్వేలు వేగవంతం..కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా..



???పెన్ పవర్ గుంటూరు, నవంబరు 18 : జిల్లాలో ప్రభుత్వ పథకాల సర్వేలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి ఉపాధి హామీ పథకం, గృహనిర్మాణం, గ్రామ,వార్డు సచివాలయాల సేవలు, రెవెన్యూ అంశాలపై ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతనదారులకు జాబ్ కార్డులు, ఇకేవైసీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉఫాధి హామీ పథకం ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు చేసిన పంచాయితీ భవనాలు, సీసీరోడ్ల నిర్మాణం, పశువుల దాణా పంట సాగు, ఉద్యాన పంటల సాగు వారం రోజుల్లో ఖచ్చితంగా గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంగళాయపాలెం చెరువు తరహా అభివృద్ధికి ఇతర గ్రామాల్లో దీనికి అనుగుణమైన చెరువులను గుర్తించి ప్రతిపాదనలు సిద్దం చేయాలని చెప్పారు. పీఎంఏవై గ్రామీణ్ కు డిమాండ్ సర్వేను వేగవంతం చేయటానికి సచివాలయ ఉద్యోగులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్ హౌసింగ్ లే అవుట్ లలో అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్లు సోమవారం నాటికి అందించాలన్నారు. ప్రజలు ఇంటివద్ద నుంచే ప్రభుత్వ సర్వీసులు వినియోగించుకునేందుకు వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వీస్ లను మన మిత్రా యాప్ ద్వారా తీసుకుంటున్న వారి వివరాలను ఎంపీడీవోలు, తహాశీల్దార్లు సేకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి ఆటో డ్రైవర్ల సేవలో, తల్లికి వందనం నగదు జమ పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. సర్వేలలో నిర్లక్ష్యం వహించే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న రీసర్వేలో జరిగిన మ్యూటేషన్లను సబ్ కలెక్టర్, ఆర్డీవో పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. సరిహద్దు వివాదాలు, విస్తీర్ణం తేడాల పై అధికారులు జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్లను మరోసారి తనిఖీ చేయాలన్నారు.
జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎపిఎఫ్ఐఆర్ లో రైతుల ఈకైవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అర్జీల పరిష్కారం ముఖ్యంగా పోలాల సర్వేకు సంబందించినవి నిర్దేశించిన ప్రోసిజర్స్ ను తహాశీల్దార్లు, సర్వేయర్లు ఖచ్చితంగా పాటించాలన్నారు. సుమోటోగా కాస్ట్ వెరిఫికేషన్ ను పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్తి, ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగేలా మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతిబసు, సీపీఓ శేషశ్రీ, జిల్లా పంచాయితీ అధికారి సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, హౌసింగ్ పీడీ ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జెడీఏ సత్యనారాయణ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి ప్రసూనా, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై దాడులు ఆపాలి : సిపిఐ



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 18 :** సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు దేశంలో దళితులు, గిరిజనలు, మైనారిటీలు, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా జనగణన లో కులగణన చేపట్టాలని ఏర్పేడు మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య మండల కార్యదర్శి సర్దార్ శివ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తుండు మల్లికార్జున్ పార్టీ శాఖా కార్యదర్శి మనీ మరియు మహిళలు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి చిరునామా పశ్చిమ నియోజకవర్గ.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో, వివిధ సమస్యలతో వచ్చిన మహిళల నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు. రాజకీయాల్లోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజలతో మమేకమై పనిచేస్తున్న గళ్ళా మాధవి, మహిళల కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించడం పట్ల నియోజకవర్గవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూమంగళవారం అంటే పశ్చిమ నియోజకవర్గానికి ప్రత్యేకమైన రోజు అని, ప్రతి మహిళా తమ సమస్యలను భయపడి కాకుండా ధైర్యంగా చెప్పుకునే వేదిక ఇదే అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.పెన్షన్, పోలీస్ స్టేషన్ సంబంధిత సమస్యలు, హాస్పిటల్ ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, స్థానిక అభివృద్ధి వంటి అనేక విభాగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.
మహిళలు స్వేచ్ఛగా సమస్యలు చెప్పుకునే వాతావరణం ఇవ్వడం మా ధ్యేయమని, ఈరోజు పరిస్థితి ఏమిటంటే పురుషులు కూడా తమ సమస్య చెప్పాలంటే ఒక మహిళను వెంట తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీని వలన మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. నాయకులు మాత్రమే కాదు, ఇప్పుడు కార్యకర్తలు కూడా నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ఇది ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.మహిళల కళ్లల్లో సంతోషం కనిపించడమే మా లక్ష్యమని, అలాగే నియోజకవర్గంలోని మహిళా నాయకులు వారంతా ప్రజల్లో తిరిగి సమస్యలను సేకరించి, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం పట్ల మాధవి అభినందనలు తెలిపారు.జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ రాజకీయ అనుభవం లేకున్నా, బీసీ మహిళగా గళ్ళా మాధవి ప్రజల ఆశీస్సులతో 55 వేల మెజారిటీతో గెలిచి, రాష్ట్రంలో బలమైన మహిళా నాయకురాలిగా ఎదిగారు."గతంలో నాయకులను కలవడం కష్టం. ఇప్పుడు గుంటూరు పశ్చిమలో అయితే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే సమస్య ఉన్న చోటే ప్రత్యక్షంగా వెళ్లి మహిళలకు అండగా నిలుస్తున్నారు."ప్రత్యేకంగా మహిళల కోసం గ్రీవెన్స్ నిర్వహించడం రాష్ట్రంలోనే ఆదర్శప్రాయమైన కార్యక్రమం."అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలతో మమేకమై పనిచేస్తోందని, ప్రజల దర్బార్ పద్ధతిలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు.

# మహిళలకు కొండంత అండగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి - అళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్ 18,**మహిళల కోసం ప్రత్యేక ప్రజాదర్బర్ నిర్వహించడం అభినందనీయం,బాధల్లో కష్టాల్లో ఉన్న మహిళలకు ధైర్యాన్నిస్తున్న మహిళా గ్రీవెన్స్,మహిళా ప్రజాదర్భార్ నిర్వహించడం పట్ల సామాజిక పరంగా , వృత్తి పరంగా ఎన్నో రకాల సమస్యల్ని ఎదురుకుంటున్న మహిళలకు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి కొండంత అండగా నిలుస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహిళల సమస్యల్ని స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రత్యేకించి ప్రతీ మంగళవారం మహిళా ప్రజాదర్భార్ నిర్వహిస్తున్న గళ్ళా మాధవిని పార్టీ కార్యాలయంలో కలిసి అయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయంగా ఎలాంటి కుటుంబ నేపథ్యం లేకపోయినా 55 వేల మెజారిటీతో గెలిచిన గళ్ళా మాధవి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలను తన కన్నబిడ్డల్లా చూసుకుంటున్నారని కొనియాడారు. బాధల్లో ఉన్నవారి సమస్యల్ని వింటే గుండెల్లో సగం భారం దిగుతుందని అలాంటిది గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ప్రజల గోడు వినేవారు కూడా ఉండేవారు కాదన్నారు. ఎన్నో రకాల సమస్యలతో ఎమ్మెల్యే కార్యాలయం గడప తొక్కుతున్న మహిళలు గళ్ళా మాధవి ఇస్తున్న భరోసాతో అనందంతో , ఆత్మవిశ్వాసంతో తిరిగివెళు_న్నారని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యేలను కలవాలంటే ఎంతో ప్రహసనంగా ఉండేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులను ప్రజలు నేరుగా కలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేత్రత్వంలో రాష్ట్రంలో పారదర్శక పాలన , జవాబుదారీ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతిక్షణం ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆళ్ళ హరి అన్నారు.

# పొగాకు రహిత యువత ప్రచారం 3.0 అవగాహన ర్యాలీ.




**మచిలీపట్నం (పెన్ పవర్) నవంబర్ 18::** మంగళవారం, జిజిహెచ్ లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో పొగాకు రహిత యువత ప్రచారం 3.0అవగాహన ర్యాలీలను మంగళవారం ప్రభుత్వ సరోజన ఆసుపత్రి లో నిర్వహించారు. ఈ ర్యాలీ పొగాకు రహిత సమాజం కోసం యువతలో అవగాహన పెంచేందుకు మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుండి రామానాయుడు పేట వరకు విజయవంతంగా చేశారు . పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి యువతకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం గా తెలిపారు. పొగాకు రహిత జీవనశైలి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ టిటికె రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాట్లాడుతూ పొగాకు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని అన్నారు. పొగాకు వల్ల నోటి క్యాన్సర్ సమస్య వస్తుందని పొగాకు వాడకాన్ని మానుకోవాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, లీలా ప్రసాద్ ఎస్పీఎం శివయ్య, నర్సింగ్ ప్రిన్సిపాల్ రోజారామని, ఆసుపత్రి ఆర్ఎంఒ నిరంజన్, డాక్టర్లు, వైద్య కళాశాల స్టూడెంట్స్, నర్సింగ్ కళాశాల స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాలకు పెట్టింది పేరు బాపట్ల జిల్లా

**విద్యావనరులు సక్రమంగా వినియోగించుకోవాలి**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 18**చదువుతున్న ప్రతి విద్యార్థి తమ ప్రాంత పరిధిలో ఉన్న విద్యా వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని యువ శాస్త్రవేత్త మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ అన్నారు.పట్టు పురుగుల పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినందుకు జపాన్ దేశం యువ శాస్త్రవేత్త ప్రధానం చేసినందుకు హైవెండ్ హైస్కూల్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ ను మంగళవారం హైవెండ్ హైస్కూల్ ఎండి సాయి మహేంద్రబాబు దుశ్శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముజరుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ఉత్తమ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు.విద్యార్థులు ఏ దేశాలలో విద్యను అభ్యసించినప్పటికి మాతృ దేశానికి అవసరమైన నూతన ఆవిష్కరణలను అందించాలన్నారు.విద్యా రంగంలో పలు కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోహిద్దీన్ బేగ్, హైవెండ్ హైస్కూల్ ఎండీ సాయి మహేంద్రబాబు,ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు రఫీ,షర్మిల బేగం,రాజ్యలక్ష్మి, షబీనా, ఫరీద,హిమబిందు,జరీనా తదితరులు పాల్గొన్నారు

# సుందర మచిలీపట్నం లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం ు- కొల్లు రవీంద్ర

- దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం అభివృద్ధిలో వెనుకబడకూడదు
- ప్రతి వీధికీ సిమెంటు రోడ్డు వేసి చూపిస్తాం
- ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి సాకారం చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పని చేస్తున్నాం
- మచిలీపట్నంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం (పెన్ పవర్) నవంబర్ 18:** దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడకుండా చూసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. 48వ డివిజన్లో డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 35వ డివిజన్ రాజుపేట కొత్త మసీదు సెంటర్లో మూడు కల్వర్టులు, రెండు డ్రైన్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 48వ డివిజన్ నిజాం పేట రంగా విగ్రహం పక్క రోడ్డులో కల్వర్టు మరియు హెచ్ డీ పీ ఈ పైపులైన్ పనులను ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపాలిటీని 2014-19 మధ్య కార్పొరేషన్‌గా మార్చాం. వద్దె రంగారావుగారి చొరవతో మచిలీపట్నంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారు. తర్వాత నడకుదిటి నరసింహారావు , బచ్చుల అర్జునుడు మచిలీపట్నంలో సిసి రోడ్లకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం 95 శాతం వరకు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాం. మిగిలిన ప్రాంతాల్లో కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. నేను తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి వెంటనే నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణాలకు పెద్దపీట వేశాను. టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాను. మంచినీటి ఇబ్బందులు పరిష్కరించడం లక్ష్యంగా 20 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాం. 8 రిజర్వాయర్లు నిర్మించడంతోనే అన్ని ప్రాంతాల్లో తాగునీరు అందిస్తున్నాం. విద్యుత్ సమస్యలను కూడా శాశ్వతంగా పరిష్కరించబోతున్నాం.

మున్సిపాలిటీల్లో డ్రైనేజీల నిర్మాణానికి రూ.60 కోట్ల ప్రతిపాదనలు పంపించాం. ఆ నిధులతో రెండు అడుగుల్లోపు ఉన్న డ్రైన్లు పూర్తి చేస్తాం. పెద్ద డ్రైన్ల కోసం మరో రూ.13 కోట్లు కావాలని ముఖ్యమంత్రిగారిని కోరాం. త్వరలోనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతున్నాం.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. హామీ మేరకు పెన్షన్లను తొలి నెలలోనే రూ.4000కు పెంచాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలన్నీ పక్కాగా అమలు చేసి చూపించాం. అన్నదాత సుఖీభవతో ఇప్పటికే రూ.7వేలు ఇచ్చాం. రేపు మరో రూ.7000 ఇవ్వబోతున్నాం.



20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ఎన్నికల హామీ మేరకు గతంలో ఎన్నడూ లేనంత ఘనంగా సీఐఐ సదస్సు నిర్వహించాం. రెండు రోజుల్లోనే సుమారు 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. తద్వారా 15 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఒకప్పుడు విజన్ 2020లో భాగంగా ఐటీని ప్రోత్సహిస్తే.. కంప్యూటర్లు కూడు పెడతాయా అని అవహేళన చేశారు. కానీ నాటి ఐటీ విప్లవం నేడు ఎంత మందికి ఉద్యోగాలు కల్పిస్తోందో, ఎన్ని కంపెనీలు రావడానికి దిక్సూచిలా నిలిచిందో ప్రజలు ఆలోచించుకోవాలి. విభజన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ.. ఒక్కో ఇటుక పేర్చి నిర్మించుకుంటూ వచ్చాం. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పెట్టుబడుల్ని ఆకర్షించడం కోసం 25 రకాల పాలసీలను తీసుకొచ్చాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో పెట్టుబడి దారులకు భరోసా కల్పించాం. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారు. వారి కష్టానికి ప్రజలంతా సహకరించడం ద్వారా మాత్రమే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జనసేన నాయకులు వాసు , భాగ్యరాజు, మద్ది వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సాంకేతికత విద్య అత్యవసరం - హెూమియో వైద్యులు కావూరి రఘుచంద్.



**పెన్ పవర్,నవంబర్ 18,అద్దంకి :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఐదవ రోజు అద్దంకి గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రకాశం ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన అంశం నేటి సమాజం గ్రంథాలయాల ఆవశ్యకత అంశం మీద వ్యాసరచన పోటీ మరియు చిత్రలేఖనం రెండు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హెూమియో వైద్యులు కావూరి రఘుచంద్ మాట్లాడుతూ

మాతృభాష ఎంత ముఖ్యమో విద్యార్థులు ఎదుగుదలకు జాతీయ భాష హిందీ మరియు ఇంగ్లీషు అంత అవసరమని ఈ మూడు భాషల నేర్చుకుంటేనే విద్యార్థులు వారి వారి లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. తెలుగు భాషలో 56 అక్షరాలు ఉన్నాయని అదే చైనా భాషలో 5500 అక్షరాలు ఉన్నా కూడా ప్రపంచాన్ని శాసించే విధంగా వారు చదువులో గాని ఉపాధిలో గాని అవి రెండు వారు శ్వాసగా జీవిస్తారన్నారు. అందుకే వారు టెక్నికల్ స్కిల్స్ లో ప్రపంచంలో ముందు వరసలో ఉన్నారన్నారు.

ఉపాధ్యాయులు మండవల్లి రాజు మాట్లాడుతూ విద్యలో కౌన్సిలింగ్,,గ్రూప్ డిస్కషన్ అత్యవసరమని అందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల విజేతలకు డాక్టర్ యు దేపాలన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు, గ్రంథాలయ అధికారి సిహెచ్ వివిల్ వసుంధర దేవి, గాడేపల్లి దివాకర్ దత్తు, రొటేరియన్ మలాది శ్రీనివాసరావు, వెలనాటి రామారావు, తాళ్లూరి బాబురావు, జి ప్రసాద్, శశిధర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**హాజరు శాతం పెంచేందుకే ఉచిత సైకిళ్ల పంపిణీ**
**ముప్పవరం పీఎస్ఎన్ సీసీ విద్యార్థులకు ఉచితంగా 110 సైకిళ్ల పంపిణీ**
**అద్దంకిలో ఇప్పటి వరకు 5,100 మందికి సైకిళ్ల అందజేత**




**పెన్ పవర్, నవంబర్ 18,అద్దంకి:** ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలోని పీఎస్ఎన్సీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులకు ఇటలీకి చెందిన ఐ.ఎస్.పీ, ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంగళవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 16,300కు పైగా టీచర్ పోస్టులను డిఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. పాఠశాలకు దూరం కాకుండా, తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండేందుకు, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఆయన చెప్పారు.

అద్దంకి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5,100 మందికి పైగా విద్యార్థులకు ఇప్పటి వరకు సైకిళ్లను ఉచితంగా అందించామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఇందులో అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. సైకిళ్ల పంపిణీ తరువాత పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని మంత్రి గొట్టిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జాతీయ రహదారులపై సైకిళ్లతో ప్రయాణించేప్పుడు అప్రమత్తంగా ఉండాలంటూ విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రమాదాలు జరగకుండా, రోడ్డుకు పక్కగా వెళ్లేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సైకిల్ ప్రయాణాలపై తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు తగు జాగ్రత్తలు చెప్పాలంటూ మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే మౌజన్లు, ఇమామ్ ల ఆత్మగౌరవం..ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.**జగన్ పాలనలో వేతనాలు కూడా కూటమి పాలనలో చెల్లింపుతాజాగా రూ.90 కోట్ల విడుదలపై హర్షం మౌజన్లు, ఇమామ్ సమస్యల పరిష్కారానికి కృషిగుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్మౌజన్లు, ఇమామ్ ల ఆత్మ గౌరవాన్ని కాపాడింది కూటమి ప్రభుత్వమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని మౌజన్లు, ఇమామ్ లతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. తొలుత ఈ ఏడాదికి మౌజన్లు, ఇమామ్ ల గౌరవ వేతనం రూ.90 కోట్లు అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లడుతూ గత జగన్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మౌజన్లు, ఇమామ్ లకు అందించాల్సిన గౌరవ వేతనానికి కూడా కొర్రీ పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వంలో ఇవ్వాల్సిన గౌరవ వేతనాన్ని కూడా అందించామని తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబనకు విరివిగా సబ్సిడీపై రుణాలందిస్తున్నామని తెలిపారు. ఉపాధి శిక్షణతోపాటు స్కిల్ కమ్యూనికేషన్స్ ద్వారా జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

# “స్త్రీ శక్తి రన్నింగ్ కాంపిటిషన్” కార్యక్రమం..



???**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.**ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో “స్త్రీ శక్తి రన్నింగ్ కాంపిటిషన్” కార్యక్రమం నిర్వహించబడింది. గుంటూరు నగరంలోని పలు కాలేజీలకు చెందిన భారీ సంఖ్యలో యువ బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఆంధ్రప్రదేశ్ బిజెపి ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ హాజరై, ఝాన్సీ లక్ష్మీభాయి యొక్క శౌర్యం, ఆమె చూపిన దేశభక్తి, మహిళా సాధికారతపై విశదీకరించారు.అదేవిధంగా, యువతలో ప్రత్యేకించి బాలికలు క్రీడల్లో పాల్గొనడం ఎంత ముఖ్యమో, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, శారీరక దృఢత్వానికి ఎలా దోహదపడతాయో వివరించారు.తరువాత, వల్లూరు జయప్రకాశ్ నారాయణ , ఏబీవీపీ కార్యకర్తలు మరియు బిజెపి నాయకులతో కలిసి రన్నింగ్ పోటీలకు ఫ్లాగ్ ఆఫ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏబీవీపీ నాయకత్వానికి, పాల్గొన్న విద్యార్థినులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ రాయుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మహాభారతాన్ని తలపించేదే పల్నాటి యుద్ధం

- దాయాదుల పోరుతో గురజాల, మాచర్ల రాజ్యాలు
- నాగమ్మ, బ్రహ్మనాయుడు రాగద్వేషాల మధ్య జరిగిందే ఈ పల్నాటి యుద్ధం
- పౌరుషనికి ప్రతీక పల్నాటి కార్యమపూడి ఉత్సవాలు
- రణక్షేత్రంలో రాచగావుతో ప్రారంభం కానున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలు








%పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణ క్షేత్రమే ఒకప్పటి కార్యమపూడి నేటి కారంపూడి. పల్నాటి యుద్ధంలో అసురుబాసిన వీరులను స్మరించుకుంటూ జరిపే ఉత్సవాలే పల్నాటి వీరచార ఉత్సవాలు ఇలాంటి ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో జరపగా భారతదేశం లోని ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కారంపూడి లో ఈ ఉత్సవాలు ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగుతాయి. కార్తీకపౌర్ణమి నాడు పోతురాజుకు పడిగాం కట్టి ఉత్సవాలకు అంకురార్పణ ప్రారంభం అవుతుంది. ఆ తరువాత కార్తీక అమావాస్య రోజున ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు రాచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు అనే నామాలతో ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. 11వ శతాబ్దంలో కారంపూడి నాగులేరు ఒడ్డునే గల రణభూమి లో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. కార్తీక అమావాస్య రోజునే పల్నాటి ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంతే పల్నాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు యుద్ధం జరిగింది అని అందువలనే పల్నాటి వీరారాధన ఉత్సవాలు ఐదు రోజులు జరుగుతాయి అని పలనాటి వీరచారపీఠం తెలుపుతుంది. కారంపూడికి ఒక ఘనమైన చరిత్ర ఉంది యుద్ధంలో వీరులుగా నిలిచిన అమరులను స్మరించుకునేందుకు వీర్లదేవాలయం నిర్మించారని చరిత్ర చెపుతుంటే వీరుల ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికే సాక్షాత్తు ఆ బాధ్యతలు బ్రహ్మనాయుడు ఏ అప్పగించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఈ యుద్దానికి అనేక కారణాలు ఉన్నాయి అనుగురాజు పాలన గురజాలను రాజ్యాంగ చేసుకోని బ్రహ్మనాయుడు ని మంత్రి వర్గంలో పాలించిన సమయంలో నాగమ్మ ఆతిధ్యం స్వీకరించి కానుకను కోరుకోవటం అనంతరం కాలంలో అనుగురాజు కొడుకు అయినా నలగమూడి పరిపాలనలో కానుకగా మంత్రి పదవిని నాగమ్మ అడగటంతో పల్నాడు చరిత్రకు అంకురార్పణ జరిగింది. అప్పటికే వైష్ణవం ద్వారా ప్రజలలో సమసమాజ స్థాపనకు బ్రహ్మన్న సుస్థిర స్థానం పొందాడు ఇదే క్రమంలో శైవమతాన్ని ప్రబోధిస్తూ నాగమ్మ పల్నాడు లో ముఖ్య స్థానం సంపాదించింది. ఈ క్రమంలో పల్నాటి రాజ్యాం రెండు ముక్కలు అయింది అలుగురాజు మొదటి భార్య సంతానమైన నలగామరాజుకు గురజాల రెండవ భార్య సంతానమైన మలిదేవులకు మాచర్ల రాజ్యాంగా పంపకాలు జరిగాయి మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు గురజాల రాజ్యానికి నాయకురాలు నాగమ్మ మంత్రి గా పనిచేసింది. దాయాదుల మధ్య పోరే ఈ పల్నాటి యుద్ధం నాగమ్మ పన్నిన కుట్రలు కుతంత్రాలతో బ్రహ్మనాయుడు వనవాసం చేసినట్లు కూడా చరిత్ర చెపుతుంది కోడిపోరు తో ఓడిన మాచర్ల రాజ్యాన్ని తిరిగి మలిదేవులకు అప్పగించాలని గురజాల రాజు నలగామిని వద్దకు సంధికి వెళతాడు ఈ క్రమంలో నాగమ్మ ప్రభావంతో చల్లగుడిపాడు వద్ద సంధికి వెళ్లిన వ్యక్తి హత్యకు గురవ్వటం ఈ సంఘటన తో గురజాల, మాచర్ల రాజ్యాల మధ్య మరింత వైరం పెరిగి పల్నాటి యుద్దానికి దారితీసింది అని చరిత్ర చెపుతుంది. ఈ వీర్ల దేవాలయానికి నాటి నుండి వంశపార్యపర్యంగా పిడుగు వంశం వారే ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు యుద్ధంలో అమరులైన వీరులను ఇప్పటికి స్మరించుకోవడం హర్షించతగ్గ విషయం అలనాటి యుద్ధ ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు వీరచారవాంతులు ఐదు రోజుల ఉత్సవాలలో ప్రదర్శిస్తారు పల్నాటి యుద్ధంలో మరో ప్రాముఖ్యత కూడా సంతరించుకుంది రాజుల మధ్య దాయాదపోరు మంత్రుల మధ్య వైష్ణ శైవ మతల పోరు పలనాడు యుద్దానికి అంకురార్పణగా చెప్పవచ్చు కులమతాలకు అతీతంగా మాచర్ల రాజ్యాన్ని బ్రహ్మనాయుడు కాపాడుతుంటే కుట్రలు కుతంత్రాలతో మాచర్ల రాజ్యాన్ని వాసం చేసుకునేందుకు గురజాల రాజ్యాం ప్రయత్నిస్తుంది కులమతాలకు అతీతంగా అలనాడు బ్రహ్మనాయుడు సమసమాజ స్థాపనకు సపంతి భోజనాలను ఏర్పాటు చేయటమే కాకుండా దళితుడైన కన్నమదాసు ను దత్తపుత్రునిగా స్వీకరించి ఒక వీరునిగా తయారుచేసిన ఘనత కూడా అలనాడు బ్రహ్మనాయుడు కే దక్కాయి. ఇది జీర్ణించుకోలేని నాయకురాలు నాగమ్మ గురజాల, మాచర్ల రాజ్యాల మధ్య రాజద్వేషాలను పెంపొందించేది అని చరిత్ర చెపుతుంది. ప్రతి ఏటా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న వీరచారవంతులు కార్తీక అమావాస్య రోజున రణక్షేత్రమైన కార్యమపూడి చేరుకొని ఐదు రోజుల పాటు ఉత్సవాలను జరుపుకుంటారు. ఏదిఏమైనా దాయాదుల పోరు నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు రాగద్వేషాల మధ్య జరిగిందే ఈ పల్నాటి యుద్ధం.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను పోస్కో సంస్థకు అమ్మేయాలనుకున్నప్పుడు జగన్ కు కార్మికుల కష్టసుఖాలు గుర్తురాలేదా? : ప్రత్తిపాటి

- కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడమే చంద్రబాబు తప్పా? : ప్రత్తిపాటి..
- గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కు పరిరక్షకులు నోరేత్తలేదా? : ప్రత్తిపాటి..
- విశాఖ స్టీల్ ప్లాంట్ ను గంపగుత్తగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన జగన్ అండ్ కో విషప్రచారాన్ని ప్రజలు ఎప్పటికి నమ్మరు : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 18:** చిలకలూరిపేట: రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయ అజ్ఞానులు, కాలానుగుణంగా మారుతున్న అభివృద్ధి సాధ్యసాధ్యాల గురించి తెలియని మందబుద్ధులే విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారు. కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడం తప్పెలా అవుతుందో వారు సమాధానం చెప్పాలి. ఒక పబ్లిక్ సెక్టార్ సంస్థకు గతంలో దేశంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు చేయని సాయం చంద్రబాబు చేశారనే నిజాన్ని గ్రహించాలి.

**అప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టి.. ఇప్పుడు నీతివాక్యాలా?**

అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా స్టీల్ ప్లాంట్ ఆస్తులు, భూములు అమ్మకానికి పెట్టిన జగన్ %డ% కో నేడు నీతి వాక్యాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మొత్తం ఉక్కు ఫ్యాక్టరీనే గంపగుత్తుగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన వారు నేడు పోసుకోలు కబుర్లతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారనే నిజం ప్రజలకు తెలియంది కాదు. గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి ఆ ప్రాంతంలో రాజధాని కడతామన్నప్పుడు విశాఖఉక్కుపరిరక్షకులు, కార్మిక పక్షపాతులు నోరేత్తలేదేమి? విశాఖ ఉక్కు పేరెత్తే అర్హత జగన్ కు వైసీపీకి లేదు.

వాజ్ పేయ్ హాయాం నుంచి మోదీ పాలన వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీనేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కృషిచేశారు. ప్లాంట్ ను కాజేయాలని చూసిన జగన్ దుర్మార్గాన్ని పటాపంచలు చేస్తూ కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రప్రభుత్వ రాయితీలతో కలిపి చంద్రబాబు రూ. 14 వేల కోట్ల వరకు సాయం అందేలా చూశారు. అంతకుముందు వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్నప్పుడే స్టీల్ ప్లాంట్ నష్టాల భర్తీకి రూ. 1350 కోట్లు అందించింది చంద్రబాబు కాదా? మరోసారి రూ. 1400 కోట్ల ప్యాకేజీ మంజూరు చేయించి ప్లాంట్ మనుగడను కాపాడిందిముమ్మాటికీ ముఖ్యమంత్రి చంద్రబాబే. ప్రభుత్వ సాయం, సహకార సద్వినియోగంతో సంస్థను వృద్ధి చేస్తేనే కార్మికులు, వారి కుటుంబాలకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే అందరూఅంగీకరించాల్సిన వాస్తవం. ప్రభుత్వాలు, నాయకులు ప్లాంట్ మనుగడకోసం ఉదారంగా అందించే సాయాన్ని, కొందరు తమస్వార్థ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడంఎంతవరకు సబబో విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఆలోచించాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో హితవుపలికారు.

# నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లోని అన్నా క్యాంటీన్‌కు లక్ష రూపాయల విలువైన ( ఆర్ ఓ) ప్లాంట్ బహూకరణ

**పి-4 ఫలితాలను సాధిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**






**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 18:** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు, పి-4 కార్యక్రమం ద్వారా నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లోని అన్నా క్యాంటీన్‌కు లక్ష రూపాయల విలువ చేసే ఆర్వో మంచినీటి ప్లాంట్‌ను మురళి పెయింట్స్ అధినేతలు మంగళవారం బహూకరించారు. కీర్తిశేషులు కోట మురళీమోహన్ రావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఈ ఆర్వో ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా అన్నా క్యాంటీన్‌కు వచ్చే ప్రతి పేద, మధ్య తరగతి వ్యక్తికీ స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులోకి వస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అన్నా క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాదెండ్ల,యడ్లపాడు మండలాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1.62 కోట్లు మంజూరు : ప్రత్తిపాటి

**ప్రత్యేక విజ్ఞప్తిపై స్పందించి నియోజకవర్గంలోని పలు పాఠశాలల అభివృద్ధికీ నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 18:** చిలకలూరిపేట: మండలంతో పాటు, నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు,ల్యాబ్ లు, ప్రహరీల నిర్మాణం,కంప్యూటర్ రూముల ఏర్పాటుకు ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసింది. మంత్రి లోకేశ్ గతంలో చేసిన విజ్ఞప్తిపై స్పందించి, కేంద్రప్రభుత్వ సహకారంతో చిలకలూరిపేట రూరల్,పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 2.10 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దానికికొనసాగింపుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి కూడా అదనంగా నిధులు కేటాయించారు. చిలకలూరిపేట మండలంతో పాటు ఇతర మండలాల్లోని పాఠశాలలకు కూడా నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. తన అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రి లోకేశ్ నాదెండ్ల,యడ్లపాడు మండలాల పరిధిలోని, మౌలిక వసతులు అవసరమైన కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు నేడు అదనంగా బిగ్స్ (బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) కార్యక్రమంలో భాగంగా మరో రూ. 1.62 కోట్లు మంజూరు చేయిస్తున్నట్టు తెలియచేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అడిగిన వెంటనే పాఠశాలల అభివృద్ధికి కేంద్ర సహాకారానికి, రాష్ట్ర కేటాయింపులు జతచేసి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజలు,ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుల తరుపున మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మక్కా యాత్ర ప్రమాదంలో సజీవ దహనం అయిన మృతుల కుటుంబలకు సంతాపం

- 45 మంది హైదరాబాదీయుల మృతికి సంతాపం తెలియజేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు
- వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూర్చాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా ను



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 18:** పవిత్రమైన మక్కాయాత్ర ప్రమాదంలో ఉమ్రా యాత్రకు వెళ్లిన 45 మంది హైదరాబాదీయులు సజీవ దహనం అవడం అనేది చాలా దురదృష్టకరం. ఒక డ్రైవర్ చేసిన తప్పిదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం అంటే ఇది అంతులేని విషాదం. మాటలకు అందని విషాదం. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్ ని ప్రార్థించి అందరూ బాగుండాలని చెప్పి కోరుకుంటారు. కానీ ఈ యాత్రలోనే ఈమధ్య ఇంత పెద్ద ఎత్తున సంఘటన ఎక్కడ కూడా జరగలేదు. ఇది జరగటం అనేది దురదృష్టకరం. దీనికి పూర్తిగా సంతాపం వ్యక్తం చేస్తున్నాను. అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు జరగకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

# ఘనంగా నరసరావుపేట ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ 40వ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 18:** నరసరావుపేట నరసరావుపేట ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ 40వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రత్యేక విద్యా బోధన అందిస్తున్న ఈ పాఠశాల 40 సంవత్సరాలుగా అందరి మనసులను గెలుచుకుంటూ సేవలందిస్తోందని అయన అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఈ పాఠశాల నిరంతరం దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుండటం అత్యంత అభినందనీయం. ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తాం అని హామీ ఇచ్చారు. వేడుకల్లో విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అతిథులను ఆకట్టుకున్నారు. పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం సంతోషంగా ముగిసింది.

# నరసరావుపేటలో రూ.85 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చొరవతో అభివృద్ధి పరుగులు**





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 18:** నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా సాగుతున్నాయి, దానికి నిదర్శనంగా ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే మెయిన్ రోడ్డును ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85 లక్షల వ్యయంతో తారు రోడ్డుగా నిర్మిస్తున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట లోని వినుకొండ రోడ్డులోని ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ లేఅవుట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డు ను తారు రోడ్డుగా నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయాన్నారు. ఆ దిశలో భాగంగానే ఎన్టీఆర్ కాలనీ వాసుల కోరికను నెరవేరుస్తూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. 850 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ తారు రోడ్డుతో పాటు, 2026 మార్చి నాటికి కాలనీలో సైడ్ కాలువలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల నిర్మాణం కూడా పూర్తవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో వెల్లలచెరువు సొసైటీ - పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య



**పెన్ పవర్, నవంబర్ 18, అద్దంకి :** సొసైటీ పరిధిలోని రైతులకు వెల్లలచెరువు సహకార బ్యాంక్ అభివృద్ధి పదంలో ఉందని ఒంగోలు పి డి సి సి బ్యాంకు చైర్మన్ సీతారామయ్య అన్నారు. 75 వ అఖిల భారతసహకార బ్యాంకు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం వెల్లలచెరువు సహకార బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ పిల్లలకు సైబర్ నేరాలపై మరియు లోన్ యాప్స్ ద్వారా కలిగే నష్టాలపై వివరించారు. బ్యాంకు ఖాతాలు యొక్క ఉపయోగాలు, పొదుపు రుణాలు, బ్యాంకు డిపాజిట్లు అనేకమైన అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంక్ సీఈవో వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, నాయకులు ఆలూరి శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ ఉమా సూపర్వైజర్ ఏడుకొండలునాయక్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ ఏడుకొండలు, డైరెక్టర్ లు కంచేటి భాస్కరరావు, గమిడి కోటేశ్వరరావు, సీఈఓ రావెళ్ల ఆంజనేయులు, సిబ్బంది శ్రీనివాసరావు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి మీటర్లు కల్గిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు రానున్న 3 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. కమిషనర్ పులి శ్రీనివాసులు...



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి మీటర్లు కల్గిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు రానున్న 3 రోజుల్లో బకాయిలు చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్లు తొలగిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో జిఎంసి త్రాగునీటి మీటర్లు కల్గిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు నిర్దేశిత మీటర్ చార్జీలు చెల్లించడంలేదని, ఇప్పటికే షుమారు రూ.29 కోట్లు బకాయిలు ఉన్నాయని, 3 రోజుల్లో బకాయిలు చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్ లు తొలగిస్తామని తెలిపారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా సచివాలయ కార్యదర్శుల ద్వారా పలుమార్లు బకాయిలు చెల్లించాలని తెలియచేసినా స్పందిచక పోవడం వలన ట్యాప్ లను డిస్ కనెక్షన్ చేయాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# మహిళా పట్ల అనుచితం ప్రవర్తించి,ఆమె గౌరవానికి భంగం కలిగించిన నిందితుడికి 7 నెలల జైలు శిక్ష.. పాత గుంటూరు పోలీస్ స్టేషన్..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 18.**

షేక్ హసీనా సన్నాఫ్ అబ్దుల్ ఖలీల్, వయస్సు: 21 సంవత్సరాలు, ముస్లిం కిద్వాయ్ నగర్ ద్వారా కులం, ఏ ఎం సి దగ్గర, పొన్నూరు రోడ్డు, పాత గుంటూరు, గుంటూరు పట్టణం అనే మహిళా ది.24.12.2019 వ తేది న పాత గుంటూరు పోలిస్ స్టేషన్ కి వచ్చి సయ్యద్ జుబేర్ అహ్మద్ సన్నాఫ్ సయ్యద్ మొహీబ్, వయస్సు 25 సంవత్సరాలు, ముస్లిం ద్వారా కులం, హజరత్ జున్ను షాహిద్ నగర్, హుస్సేన్ నగర్ సమీపంలో, పాత గుంటూరు, గుంటూరు టౌన్ అనే వ్యక్తి ఆమె కళాశాలకు వెళుతున్నప్పుడు ఆమెను నిర్బంధించి, ప్రేమ పేరు తో క్రమం తప్పకుండా వేధిస్తున్నాడు అని, ఆమె పెద్దలు మందలించిన కూడా ప్రేమ వేధిస్తున్నాడు అని రిపోర్ట్ ఇవ్వగా, ఎండీ. మీరజ్ ఎస్ఐ గారు కేసు నమోదు చేసి వేగవంతం గా దర్యాప్తు చేసి, సాక్షాదాలను సేకరించి కోర్టు నందు ఛార్జ్ షీట్ ఫైల్ చేసారు. న్యాయమూర్తి సదరు ముద్దాయి కి ది. 18.11.2025 వ తేది న 7 నెలల సాధారణ జైలు శిక్ష మరియు %=ం%.3,000/- జరిమాన విధించినారు.

ఈ కేసు దర్యాప్తు ని పాత గుంటూరు సిఐ అయిన కె వెంకట ప్రసాద్ కేసు పోరుగతి ని పరిశీలించగా, కేసు నమోదు చేసి సాక్షాదాలను సేకరించి కోర్టు నందు ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన ఎండీ. మీరజ్ ఎస్ఐ ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.శౌరి వాదనలు వినిపించారు. పాత గుంటూరు కోర్టు కానిస్టేబుల్ వీవీ నాగిరెడ్డి కేసు విచారణలో కీలక పాత్ర పోషించారు. వీరందరినీ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.



# యాజలి కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన గుండ్రెడ్డి శివ దంపతులు..

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 18**

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని శ్రీ దేవాలయ ప్రాంగణంలో వేయించేసియున్న శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా కర్లపాలెం మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ, అనురాధ దంపతులు కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం గొండ్రెడ్డి శివ అనురాధ దంపతులు 11 కేజీల కర్పూరంతో కార్తీక జ్యోతి వెలిగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారుగా 1200 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, జనసేన నాయకుడు ఇక్కుర్తి వెంకటాద్రి నాయుడు, బాపట్ల కాపు సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పుప్పాల సాంబయ్య, బేసబత్తుని సత్యనారాయణ, ఆలయ మేనేజర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పరాకాష్టకు చేరిన ప్రతీకారం...

మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కు బంగ్లాదేశ్ కోర్టు మరణశిక్ష విధించింది. అక్కడ జరిగిన అల్లర్లకు హసీనా ప్రధాన కారణమని భావిస్తూ కోర్టు ఈ శిక్ష విధించింది. అంతేకాదు భారతదేశంలో తలదాచుకున్న ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కోరింది. సోమవారం జరిగిన ఈ పరిణామాలు ఒక్కసారిగా చర్చకు దారి తీసాయి. వాస్తవానికి గత ఆగస్టు నుంచి హసీనా మన దేశంలో ఉంటున్నారు.. ఇంగ్లాండ్ దేశానికి శరణార్థిగా వెళ్లడానికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ అక్కడి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. దీంతో ఆమె భారత దేశంలోనే ఉండిపోవాల్సి వస్తోంది.ప్రస్తుతం బంగ్లాదేశ్ లో విపరీతంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. తాత్కాలిక యూనస్ ప్రభుత్వం మీద అక్కడి ప్రజలతో నమ్మకం పోయింది.. అక్కడి పోలీసులకు విస్తృతమైన అధికారాలు ఇవ్వడం ప్రజలకు నచ్చడం లేదు. దీనికి తోడు అవినీతి పెరిగిపోయింది.. అంతర్జాతీయ నోబెల్ బహుమతి సాధించిన యూనస్ పరిపాలన విషయంలో ఆ స్థాయిలో పట్టు సాధించలేకపోతున్నారు. దీంతో ప్రజలకు ఉన్న ఆశలు అడియాసలు అవుతున్నాయి. అక్కడి ప్రజలు వీధులలోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. పాలనలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి యూనస్ ప్రభుత్వం చేయని పని అంటూ లేదు. అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారిపోయిన బంగ్లాదేశ్.. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా అమెరికాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోంది. అయితే ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం నచ్చడం లేదు. దీంతో హసీనా ప్రస్తావన మళ్ళీ అక్కడ వస్తోంది. ఆమె ఎక్కడ జనాల్లో సానుభూతి పెంచుకుంటారేమోనని.. ప్రజలకు ఆమె వైపు దృష్టి మరలుతుందోనని భావించి.. యునస్ ప్రభుత్వం హసీనాకు వ్యతిరేకంగా అభియోగాలను మోపిందని.. కోర్టులో ప్రభుత్వం తరఫున బలంగా వాదించిందని.. దీంతో కోర్టు కూడా ఆమెకు మరణశిక్ష విధించిందని అంతర్జాతీయ మీడియా ద్వారా తెలుస్తోంది.హసీనా మన దేశంలో ఉండడం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఏమాత్రం నచ్చడం లేదు. పైగా ఇప్పుడు బంగ్లాదేశ్ అమెరికా కు



అనుకూలంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా భారత్ అమెరికాకు దూరంగా జరగడం మొదలుపెట్టింది. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న అక్కడి తాత్కాలిక ప్రభుత్వం అమెరికా మెప్పును మరింత పొందడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోంది.. ఈ క్రమంలోనే హసీనా కు మరణశిక్ష విధించేలా అక్కడి ప్రభుత్వం పావులు కదిపినట్టు వార్తలు వస్తున్నాయి. హసీనాకు మరణశిక్ష విధించిన తర్వాత ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరింది. అయితే బంగ్లాదేశ్ విన్నపాన్ని భారత్ తిరస్కరించింది. బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యం, శాంతి, సామరస్యం ఏర్పాటుకు తాము కృషి చేస్తామని.. హసీనాను అప్పగించే విషయంలో తాము తొందరపాటు నిర్ణయం తీసుకోబోమని భారత్ స్పష్టం చేసింది. మరోవైపు 1967లో హసీనాకు సరిగా నవంబర్ 17న వివాహం జరిగింది. అదేరోజు బంగ్లాదేశ్ కోర్టు ఆమెకు మరణశిక్ష విధించడం విశేషం. అయితే ఇందులో కుట్ర కోణం ఉందని.. కావాలని ఇలా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# బీసీలను ఎన్నాళ్లు...చట్టబద్ధత సాధ్యమేనా

బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామని గతంలో చాలెంజ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అవి సాధ్యం కాకపోవడంతో ఎలా ముందుకెళ్లాలా అన్నదానిపై కిందా మీదా పడుతోంది. సాధ్యం కావడం లేదు అని ప్రజలు చెప్పడానికి మొహమాట పడుతోంది. అలాగే మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్లకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన కాంగ్రెస్ హామీ, ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీని "కామారెడ్డి డిక్లరేషన్"గా ప్రకటించి, %దీజ%ల ఓటు బ్యాంకును సృష్టించుకుంది. కానీ, తాజా హైకోర్టు స్టే, సుప్రీంకోర్టు తిరస్కారాలు, ఆర్థిక-చట్టపరమైన సమస్యల మధ్య, "ఇది సాధ్యమే కాదని " క్లారిటీ వస్తోంది. తెలంగాణలో %దీజ%లు 56 శాతం జనాభా ఉన్నారు. కులగణనలో ఇది తేల్చారు. కానీ 29 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఇవి ఉద్యోగ, విద్య అవకాశాల్లో. రాజకీయంగా అయితే స్థానిక ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉంది. కాంగ్రెస్ 'కామారెడ్డి %దీజ% డిక్లరేషన్'లో %దీజ%లకు 42% రిజర్వేషన్లు, కులగణన చేస్తామని ప్రకటించారు. కులగణన చేశారు. హౌస్-టు-హౌస్ డేటా కలెక్షన్ చేశారు. %దీజ%లు 56.33% అని రిపోర్ట్ వచ్చింది. ఈ డేటా ఆధారంగా అసెంబ్లీలో రెండు బిల్లులు పాస్ చేశారు. విద్య, ఉద్యోగ లోకల్ బాడీల్లో 42% %దీజ% కోటా కల్పించారు. కానీ సుప్రీంకోర్టు పెట్టిన 50% కోటాను దాటిపోతుంది. బిల్లులు ఆమోదించాలని ఆగస్టులో రేవంత్ ఢిల్లీలో ధర్నా కూడా చేశారు. చివరికి జీవో ఇచ్చారు,, జీవోపై హైకోర్టు స్టే ఇచ్చింది. ఆ ప్రభుత్వం సుప్రీంకోర్టులో %యాూ% ఫైల్ చేసింది. ఆ ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టి ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ ను ప్రధానిని చేసుకుని బిల్లును ఆమోదించుకుంటామని ప్రకటించారు. అంటే ఆయనకు ఇప్పుడల్లా లీగల్ గా రిజర్వేషన్లు రావని క్లారిటీ ఉన్నట్లే. అయితే బిల్లులు ఆమోదించడం లేదని కేంద్రాన్ని నిందిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "42% కోటా సైంటిఫిక్, %దీజ%ల హక్కు. బిజేపీ కేంద్రం బిల్లులు పెండింగ్‌లో పెట్టి %దీజ%లను మోసం చేస్తోంది" అని ఆరోపిస్తున్నారు. కానీ న్యాయపరంగా ఊరట లభించలేదు. ప్రభుత్వం సుప్రీంకోర్టులో %యాూ% ఫైల్ చేసింది, కానీ %ూజ% "హైకోర్టు స్టే సరైనది" అని తిరస్కరించింది. సుప్రీం కోర్టు 1992 ఇంద్రా సాహ్ని జడ్జిమెంట్ ప్రకారం 50% రిజర్వేషన్ క్యాప్ పెట్టింది. కానీ తమిళనాడు 69 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com